క్లుప్తంగా

ముగిసిన శిక్షణ



విద్యార్థులతో బాధ్యులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జి సెంటర్(టీఎస్‌కేసీ) ఆధ్వర్యంలో బీకాం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణ గురువారంతో ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ జకీరుల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల బాధ్యులు రామకృష్ణ, వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుల నిరసన



ఆందోళన చేస్తున్న అధ్యాపకులు

ఖమ్మం సహకారనగర్: హైదరాబాద్‌లోని యూనివర్సిటీ పీజీ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులను అరెస్ట్ చేయడంపై ఖమ్మంలోని యూనివర్సిటీ పీజీ కళాశాల కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులు గురువారం నిరసన తెలిపారు. ముప్పై ఏళ్లుగా పనిచేస్తున్న వారికి అన్ని అర్హతలు ఉన్నా ఉద్యోగ భద్రత కల్పించక పోగా, నేరుగా నియామకాలు చేపట్టడం సరికాదన్నారు. ప్రభుత్వం తన ఆలోచనను విరమించుకునే వరకు ఉద్యమం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ గోపి, డాక్టర్ శ్యాంబాబు, డాక్టర్ పేరెల్లి కోటి, డాక్టర్ శేఖర్, డాక్టర్ మధు, డాక్టర్ రవిబాబు పాల్గొన్నారు.

పెట్రోల్‌బంక్ వద్ద ఆందోళన

నేలకొండపల్లి: పెట్రోల్‌లో నీరు కలిసిందని సదరు బంక్ వద్ద వినియోగదారులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని తిరుమలాపురం గ్రామం వద్ద ఉన్న బంక్‌లో నేలకొండపల్లికి చెందిన నాగరాజు బైక్‌లో పెట్రోల్ కొట్టించాడు. బైక్ స్టార్ట్ కాకపోవటంతో మెకానిక్ వద్దకు తీసుకెళ్లగా పెట్రోల్‌లో నీళ్లు ఉన్నాయని మెకానిక్ చెప్పటంతో బంక్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ విషయంపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు. గతంలో బైరవునిపల్లి గ్రామానికి చెందిన వారి వాహనాల్లో కూడా ఇదే పరిస్థితి రాగా ఆందోళన చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని వినియోగదారులు వాపోతున్నారు.

వినతి

ఖమ్మం మామిళ్లగూడెం: రేషన్‌షాపుల్లో సన్న బియ్యంతో పాటు 12 రకాల నిత్యావసరాల సరుకులు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సివిల్ సప్లయి ఆఫీసర్ శ్రీదేవికి గురువారం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణి మాట్లాడుతూ... పదేళ్ల నుంచి కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదని, ప్రతీ కుటుంబానికి కొత్త రేషన్‌కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, జిల్లా ఉపాధ్యక్షులు టి.ఝాన్సీ, సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభ, అంజలి, సుజాత, అరుణ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	గుడ్ బ్యాడ్ అగ్లీ
వినోద	మ్యాడ్ స్క్వేర్
సాయిరాం	జాట్
ఆదిత్య	అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి, రాజన్‌హుడ్
శ్రీనివాస	జాక్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	4
వంకాయ	26		20
బెండకాయ	26	పాలకూర	4
పచ్చిమిర్చి	30		20
కాకర	46	చుక్కకూర	4
బీర	46		20
దొండ	20	తోటకూర	4
పొట్లకాయ	30		20
చిక్కుడు	90	గోంగూర	4
గోరుచిక్కుడు	46		20
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	28	కొత్తిమీర	1
చామగడ్డ	44		30
క్యారెట్	26	పుదీన	1
బీట్‌రూట్	20		20
క్యాప్సికం	48	-ఖమ్మం వ్యవసాయం	

చెత్త.. హాంఫట్!



జటాయుతో వ్యర్థాలు, మట్టి కుప్పలను ఎత్తుతున్న కార్మికులు



వ్యర్థాలను లాగేసుకుంటున్న జటాయు యంత్రం

- ప్రధాన రహదారుల్లో ఈ యంత్రాలతో పనిచేస్తున్న కేఎంసీ కార్మికులు
- డివిజన్ల వారీగా షెడ్యూల్ తయారు..

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో పారిశుద్ధ్యంను మరింత మెరుగుపర్చడంతోపాటు రోడ్లను శుభ్రంగా ఉంచేందుకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నూతన పరికరాలను వినియోగిస్తున్నారు. రోడ్లను ఊడ్చిన తర్వాత ఏర్పడే మట్టి, చెత్త కుప్పలు ఎత్తేందుకు జటాయు (వాక్యుమ్) యంత్రాలను ఉపయోగిస్తున్నారు. ఈ యంత్రాల వినియోగంతో మట్టికుప్పలు ఎత్తేందుకు నలుగురైదుగురితో పనిలేకుండా ఇద్దరితోనే శుభ్రంగా కుప్పలను ఎత్తుతున్నారు. జటాయుతో మట్టికుప్పలను సులభంగా ఎత్తడంతో తక్కువ సమయంలో ఎక్కువ కుప్పలను రోడ్లను శుభ్రం చేస్తున్నారు.

రెండు యంత్రాలు కొనుగోలు..

నగర సుందరీకరణలో భాగంగా నిత్యం ప్రధాన రహదారులను శుభ్రం చేయిస్తున్నారు. రోడ్లపై ఉన్న మట్టి, ఇతర వ్యర్థాలను ఊడ్చి కుప్పలు చేస్తుండగా వాటిని కార్మికులు ఎత్తి ట్రాక్టర్లలో పోసి డంపింగ్‌యార్డ్‌కు తరలించేవారు. దీంతో ప్రధాన రోడ్ల వెంట ఉన్న డివిజన్లలో కార్మికులు ఇతర పనులు పక్కన పెట్టి కార్మికులు మట్టి కుప్పలు ఎత్తేందుకు వెళ్లేవారు. రోడ్లను ఊడ్చిన తర్వాత ఏర్పడే మట్టి కుప్పలను ఎత్తేందుకు కార్మికులతో పని లేకుండా మిషన్లను వినియోగించేందుకు అధికారులు నిర్ణయించారు. దీనిలో భాగంగా కేఎంసీకి రెండు జటాయు మిషన్లను కొనుగోలు చేశారు. పూణే స్టడీ టూర్‌లో ఈ యంత్రాలను పరిశీలన చేసిన అధికారులు వెంటనే అక్కడ నుండి కొత్తవి రెండింటిని కొనుగోలు చేసి తీసుకొచ్చారు. రెండు రోజుల పాటు కేఎంసీ కార్మికులకు వీటిపై శిక్షణ ఇచ్చి బుధవారం నుండి వీటిని వినియోగంలోకి తీసుకొచ్చారు.

రెండు యంత్రాలను వినియోగిస్తున్నాం..



రోడ్ల వెంట మట్టి, చెత్త కుప్పలను ఎత్తేందుకు జటాయు మిషన్లను వినియోగిస్తున్నాం. ఇప్పటికే ఒక యంత్రాన్ని ప్రారంభించగా మరో యంత్రాన్ని ప్రారంభించాం. ఇక నుండి రెండు మిషన్లను వినియోగిస్తాం. ఈ యంత్రాలు మట్టి, ఆకులు, సీసాలు, చిన్నచిన్న రాళ్లు, కర్రపుల్లలు వంటివాటిని లాగేసుకుంటుంది. ఈ వాహనాలు నడిపే డ్రైవర్లకు, యంత్రాలను ఆపరేట్ చేసే కార్మికులకు శిక్షణ ఇచ్చాం.

- ఎం.సాంబయ్య, శానిటరీ సూపర్‌వైజర్, కేఎంసీ

షెడ్యూల్ ప్రకారం..

నగరంలో ప్రధాన రోడ్లు ఊడ్చిన తర్వాత జటాయుతో మట్టి, వ్యర్థాలు ఎత్తేందుకు అధికారులు షెడ్యూల్ తయారు చేశారు. రోజుకు 7 నుండి 8 డివిజన్లలో రెండు యంత్రాలు తిరిగేలా ప్రణాళికలు చేశారు. సోమవారం 37, 26, 25, 39, 16, 18, 23 డివిజన్లలో, మంగళవారం 40, 41, 42, 43, 44, 45, డివిజన్లలో, బుధవారం 31, 32, 36, 27, 28, 29 డివిజన్లలో, గురువారం 9, 10, 11, 12, 13, 19, 14, 15 డివిజన్లలో, శుక్రవారం 1, 2, 3, 4, 5, 6, 8 డివిజన్లలో, శనివారం 35, 46, 47, 48, 50, 56, 57, 58 డివిజన్‌లలో ఈ యంత్రాలు తిరిగి మట్టి, చెత్త కుప్పలను ఎత్తనున్నాయి. ఈ మిషన్లను శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండేలా ఆదేశాలు ఇచ్చారు.

మెకానిక్‌ల సమస్యలపై కలెక్టర్ ఆరా



మెకానిక్‌లతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మంమయూరిసెంటర్: కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నగరంలోని బీకే బజార్‌లో మెకానిక్ షాపులను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు మెకానిక్‌లతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కాల్వొడ్డులో తీగల వంతెన నిర్మాణంతో కొన్ని షాపులు పోతున్నాయని చెబుతూ, వీధి వ్యాపారుల ప్రాంగణంలో నిరుపయోగంగా ఉన్న షాపులను కేటాయించాలని మెకానిక్‌లు కోరారు. అలాగే, బ్యాంకు రుణాలు అందడం లేదన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారి కుటుంబాలు, పిల్లల చదువులపై ఆరాతీశాక మాట్లాడుతూ మెకానిక్‌లు ఉపాధితో పాటు కుటుంబాల భద్రతపై దృష్టి సారించాలని సూచించారు. ఈ విషయంలో ప్రత్యేక ఆలోచన చేయనున్నట్లు చెప్పారు. రాజీవ్ యువవికాసం పథకం ద్వారా దరఖాస్తు చేసుకుంటే అర్హులకు రుణాలు అందేలా చూస్తానన్నారు. ఖమ్మం టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.కొండల్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ అన్వర్, ప్రధాన కార్యదర్శి ఎల్.మురళి తదితరులు పాల్గొన్నారు.

కేఎంసీ సమాచారం..

రాజీవ్ యువవికాసం దరఖాస్తుల పరిశీలన



దరఖాస్తులను పరిశీలిస్తున్న కేఎంసీ కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణను మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య గురువారం వేర్వేరుగా పరిశీలించారు. సందర్భంగా కమిషనర్ దరఖాస్తుదారులతో మాట్లాడి ఏఏ యూనిట్లకు దరఖాస్తు చేసుకున్నారు, వారు నెలకొల్పే యూనిట్లపై ఎంతవరకు అవగాహన ఉంది అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను రిజిస్టర్‌లో నమోదు చేసుకొని, రశీదు ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు.

రోడ్ల వెంట బండ్లు తొలగింపు..

నగరంలోని కాల్వొడ్డు సమీపంలో రోడ్ల వెంట తోపుడు బండ్లను డీఆర్‌ఎఫ్ సిబ్బంది తొలగించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని ఫిర్యాదులు అందడంతో బండ్లను తొలగించారు.

యధాతదంగా పారిశుద్ధ్య వాహనాలు..

బిల్లులు ఇవ్వడంలేదని పారిశుద్ధ్య వాహనాలు, కార్మికులను సరఫరా చేసే కాంట్రాక్టర్ గురువారం గంట పాటు వాహనాలను పారిశుద్ధ్య పనులకు పంపించకుండా నిలిపివేశారు. మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య జోక్యం చేసుకొని బిల్లులు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో వాహనాలను, కార్మికులను ఏర్పాటు చేశారు.

ఏఎంసీకి డీడీగా పదోన్నతి

ఖమ్మం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లాకు డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి లభించింది. కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న షఫీ ఉల్లాకు ఇక నుంచి డీడీ హోదా స్కేల్‌తో వేతనం అందనుంది.

క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు ప్రతిపాదనలు..

నగరంలోని టేకులపల్లి ప్రాంతంలో క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు కేఎంసీ అధికారులు ప్రతిపాదనలు చేశారు. రూ.1.90 కోట్లు ఖర్చుతో స్టేడియంను నిర్మించేందుకు ప్రతిపాదనలు చేసినట్లు తెలిసింది.

చెత్త డంప్‌ను నిలిపివేయాలని వినతి

స్వచ్ఛ ఆటోలతో వ్యర్థాలను తీసుకొచ్చి కొత్త బస్టాండ్ వద్ద కంపాక్ట్ వాహనంలో డంప్ చేసే విధానాన్ని నిలిపివేయాలని సీపీఎం నాయకులు కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు వినతిపత్రం అందజేశారు. సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ మాట్లాడుతూ.. వ్యర్థాలను తీసుకొచ్చి కంపాక్ట్ వాహనంలో నింపే సమయంలో పలు సమస్యలు ఉత్పన్నమవుతాయని, దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు.

విద్యార్థులతో మేయర్ సమావేశం..



విద్యార్థులతో మాట్లాడుతున్న మేయర్ నీరజ

నగర మేయర్ పునుకొల్లు నీరజ తన చాంబర్ వద్ద ఉన్న సమావేశ మందిరంలో ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో సమావేశమయ్యారు. కళాశాలలో రాజనీతి, పౌరశాస్త్రం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు కేఎంసీ పాలనను తెలుసుకునేందుకు కార్యాలయానికి వచ్చి మేయర్‌ను కలిసి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకులు పి.నరసింహారావు, డాక్టర్ రవి వర్ధన్, డాక్టర్ పి.వేణుమాధవ్, డాక్టర్ ఎం.పూర్ణచందర్, నాగలక్ష్మి, వి.వెంకటేష్‌బాబు, బి.అప్పారావు పాల్గొన్నారు. అనంతరం 42వ డివిజన్ నిజాంపేటలో సన్న బియ్యం లబ్ధిదారులు సయ్యద్ సుల్తానా ఇంటిలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా భోజనం చేశారు.

మోతాదుకు మించి ఎరువులు వాడొద్దు



మట్టి నమూనా సేకరిస్తున్న దృశ్యం

రఘునాథపాలెం: పత్తి, మిరప, మొక్కజొన్న పంటల్లో రైతులు మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడొద్దని.. అలా చేస్తే భూమిలో పోషకాల సమతుల్యత లోపిస్తుందని ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని వి.వెంకటాయపాలెంలో 'భూసార పరీక్షలు – మట్టి నమూనాల సేకరణ' అంశంపై రైతులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ భూమిలో సమతుల్యత లోపిస్తే ఆశించిన దిగుబడి రాకపోగా, పెట్టుబడి పెరుగుతుందని తెలిపారు. ఈ మేరకు రైతులు భూసార పరీక్షలు చేయించి సిఫారసుకు అనుగుణంగా ఎరువులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.ఉమామహేశ్వర్‌రెడ్డి, ఏఈఓ బి.శిరణ్మయి, రైతులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆర్గానిక్ మేళా

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని వీడీవోస్ కాలనీ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో శని, ఆదివారాల్లో ఆర్గానిక్ మేళాను నిర్వహిస్తున్నట్లు సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఈ మేళాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న ఏడీఏ సరిత

కూసుమంచి: పురుగుమందుల, విత్తన, ఎరువుల డీలర్లు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కూసుమంచి ఏడీఏ సరిత హెచ్చరించారు. గురువారం కూసుమంచిలోని రైతువేదికలో డీలర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రానున్న వానాకాలం పంటలకు గానూ నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామని, ప్రతీ నెల విత్తన, ఎరువుల రిపోర్ట్‌లను డీలర్లు విధిగా ప్రతీ నెల 5లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఎరువులను పీఓఎస్ మిషన్ ద్వారానే విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ వాణి, ఏఈఓలు వంశీ, సౌమ్యా, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

రామయ్యకు మంత్రి పూజలు



స్వామి సేవలో పాల్గొన్న మంత్రి శ్రీనివాసరెడ్డి

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం గాంధీచౌక్‌లోని రామాలయంలో గురువారం రాత్రి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పూజలు చేశారు. ఆలయంలో 78వ సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా స్వామి వారి పవలింపు సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పూజలు చేశాక స్వామి సేవలో పాల్గొన్నారు. ఉత్సవ నిర్వహణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వేములపల్లి నగేష్, వజ్జపు రామ్మోహన్‌రావుతో పాటు , తెల్లాకుల సాంబశివరావు, ఈగా ఉమాపూర్ణచందర్‌రావు, ఆత్మకూరి నవీన్, నోముల శ్రీనివాసరావు, అర్వపల్లి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ కుటుంబానికి పరామర్శ..

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సీపీఎం రాష్ట్ర నాయకులు ఎర్రా శ్రీకాంత్ కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించారు. శ్రీకాంత్ చిత్రపటం వద్ద నివాళులర్పించాక కుటుంబీకులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

గ్యాస్ ధరలు తగ్గించాలి..

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు గ్యాస్‌బండలతో ఆందోళన చేసి ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్‌చేశారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మం మామిళ్లగూడెం: నిరసనలో నాయకులు



నేలకొండపల్లిలో..

సంక్షిప్తంగా..

>> ఘనంగా మహావీర్ జయంతి..



ర్యాలీ నిర్వహిస్తున్న జైన్ పరివార్ సభ్యులు

ఖమ్మంగాంధీచౌక్: జైనుల మతగురువు వర్ధమాన మహావీర్ జయంతి వేడుకలను గురువారం జైన్ పరివార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహావీర్ చిత్రపటం, జెండాలతో నగరంలో ర్యాలీ నిర్వహించారు. జైన్ మతస్తుడు హిందూ జైన్ గృహంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జైన్ పరివార్ సభ్యులు పాల్గొన్నారు.

>> ఏపీ సీఎంను కలిసిన గోశాల బాధ్యులు

ఖమ్మం అర్బన్: నగరంలోని టేకులపల్లి గోశాల బాధ్యులు ఎల్లంపల్లి హన్మంతరావు ఆధ్వర్యంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడిని పలువురు గురువారం కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానాల భూముల్లో గ్రాసం పెంచేందుకు అవకాశం కల్పించాలని విన్నవించినట్లు హన్మంతరావు తెలిపారు. మందడపు సుధాకర్, కొనకంచి సురేష్ పాల్గొన్నారు.

>> విగ్రహానికి ఐరన్ స్టాండ్ ఏర్పాటు

నేలకొండపల్లి: మండలంలోని గువ్వలగూడెంలోని అంబేడ్కర్ విగ్రహానికి హెచ్‌ఎం విజయకుమారి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన స్టాండ్‌ను గురువారం ఎంఈఓ బీ.చలపతిరావు చేతుల మీదుగా ప్రారంభించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగమణి, యూత్ కమిటీ సభ్యులు దశరథ్ పాల్గొన్నారు

>> అంబేడ్కర్ విగ్రహం అందజేత

ఖమ్మం మామిళ్లగూడెం: నగరానికి చెందిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్, కెవీపీవీ కొరిపల్లి వెంకయ్య వెంకటమ్మ వేదసంహిత ట్రస్టు ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని కూసుమంచి మండలం, జుజ్జుల్‌రావు పేట గ్రామంలో బాధ్యులకు గురువారం అందజేశారు. వెంకన్న, దాట్ల సతీష్, రవి, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

>> 'సన్నబియ్యం' విప్లవాత్మక నిర్ణయం

ఖమ్మంవన్‌టౌన్: సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక నిర్ణయమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అన్నారు. సన్నబియ్యం సంబరాల్లో భాగంగా గురువారం నగరంలోని 32వ డివిజన్‌లో రత్నావత్ వీరమ్మ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. దివ్య శంకర్ నాయక్, రజనీ, స్వరూప, చంద్రిక పాల్గొన్నారు.

>> సామూహిక సీమంతం

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం 46వ డివిజన్ పరిధిలోని సారధినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం సామూహిక సీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ కన్నం వైష్ణవి, అంగన్వాడీ టీచర్ శోభ, స్థానికులు లక్ష్మి ,మల్యాల రమ, చంద్రమ్మ, ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

>> మహాసభలను జయప్రదం చేయండి



ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: వైరాలో ఈనెల 13న జరిగే టీయూసీఐ జిల్లా ప్రధాన మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య కోరారు. మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలోని పారిశ్రామిక వాడలో గురువారం ప్రదర్శన నిర్వహించారు. టీయూసీఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు ములకలపల్లి లక్ష్మీనారాయణ, కె.శ్రీనివాసులు, నాయకులు వెంకన్న, తిరుపతయ్య, రమేష్, శ్రీను, పాక లింగయ్య, ఎల్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

>> విద్యతోనే జీవితాల్లో వెలుగులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా అణగారిన జీవితాల్లో విద్యతోనే వెలుగులు నింపుతాయని ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ హాలులో వీర నారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో 'మహిళలు విద్య, చట్టాలు – పరిష్కార మార్గాలు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయులు , వీర నారీమణుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, రాజ్యాంగ పీఠికపై ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, బీఎస్.రత్న, శ్రీకళ, విజయ్ కుమారి, నాయకులు సురేష్, వీరన, మీగడ రామారావు, నాగేశ్వరరావు, నకిరీకంటి సంజీవరావు, రవీందర్ నాయక్, శివ, రమేష్, మేఘన, సుజాత, రమణి, అఖిల్, నాగలక్ష్మి, జగదీష్, మురళి, సత్యనారాయణ, త్రివేణి, జ్యోతి, విజయ, సుశీల, కవిత, రమా, కల్పన, చందు, లక్ష్మి, నాగేంద్ర, ఝాన్సీ తదితరులు ఉన్నారు.

>> ఆశ్రమానికి మతిస్థిమితంలేని వ్యక్తి

ఖమ్మం అర్బన్: కలెక్టరేట్ ఎదుట ఉన్న బస్టాప్ వద్ద కొన్ని రోజులుగా ఉంటున్న మతిస్థిమితం లేని వ్యక్తిని జిల్లా సంక్షేమ శాఖాధికారి రాంగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నం సేవా ఫౌండేషన్‌కు గురువారం తరలించినట్లు ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

>> వైభవంగా శివాలయ జీర్ణోద్ధరణ

కామేపల్లి: కామేపల్లిలోని పురాతనమైన శ్రీ బాలత్రిపుర సుందరి సహిత ఇష్టకామేశ్వరిస్వామి దేవాలయంలో జీర్ణోద్ధరణ కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. బలగం భార్గవశర్మ మంత్రోచ్చరణలు, భక్తుల శివనామస్మరణ మధ్య జీర్ణోద్ధరణ నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, మహంకాళి రామనర్సయ్య, దమ్మలపాటి శివాజీ, బండి శ్రీనివాస్, శేషారావు, నాగయ్య, వెంకటేశ్వర్లు, నెహ్రూ, ఫణిశర్మ సాయి, రఘుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

>> నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని బురహాన్‌పురం సబ్‌స్టేషన్ రామాలయం ఫీడర్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-1 ఏడీఈ నాగార్జున గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మామిళ్లగూడెం, రామాలయం సెంటర్, గాయత్రిభవన్, శ్రీ కన్వెన్షన్ హాల్, కూరగాయల మార్కెట్, డీఆర్‌డీఏ కార్యాలయం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండ 33 కేవీ ఫీడర్ మెయింటెనెన్స్ కారణంగా నేడు(శుక్రవారం) ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు కోటపాడు, చిమ్మపుడి, పాపాటపల్లి ఏరియాలో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని మంచుకొండ ఏఈ సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

>> మహ్మద్ రజబ్‌అలీకి నివాళి..



నివాళులర్పిస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్/ రఘునాథపాలెం: మాజీ ఎమ్మెల్యే రజబ్‌లీ వర్ధంతి సందర్భంగా గురువారం బైపాస్ రోడ్డులోని గిరిప్రసాద్ భవన్‌లో, రఘునాథపాలెంలోని పాపటపల్లిలో ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎస్‌కె.జానిమియా, దండి సురేష్, జమ్ముల జితేందర్‌రెడ్డి, శింగు నర్సింహారావు, యర్రా బాబు, గోవిందరావు, పోటు కళావతి, బీజీ క్లైమెంట్, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, రామాంజనేయులు, శ్రీనివాసరావు, మౌలానా, నర్సింహారావు, కర్ణకుమార్, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, బోడ వీరన్న ఉన్నారు.

>> పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఖమ్మం మామిళ్లగూడెం: కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్రప్రసాద్ కోరారు. గురువారం మాజీ భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఖమ్మం నగరం త్రీటౌన్ అధ్యక్షుడు కొణతం లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఖమ్మం రత్న గార్డెన్స్‌లో 'సంఘటన పర్వ్ – సదస్యతా అభియాన్'సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్, శాసనాల సాయిరాం, ఈదుల వీరభద్రం, జంగిలి రమణ, డోన్వన్ దాసు, రాహుల్, గోనెల శివ, శీలం శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

>> అవగాహన

ఖమ్మంరూరల్: మండలంలోని జలగంనగర్‌లో ముస్లిం, క్రిష్టియన్ మతపెద్దలతో రాజీవ్ యువ వికాసం పథకంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆన్‌లైన్ అయినవారు, కాని వారు మాన్యువల్ అప్లికేషన్స్ మండల, మున్సిపల్ కార్యాలయాల్లో ఈనెల 14 లోపు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి పురందర్, ఎంపీడీఓ కుమార్, ఎంపీఓ పాల్గొన్నారు.

>> ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



ప్రారంభిస్తున్న సీతారాంరెడ్డి తదితరులు

తిరుమలాయపాలెం: మండలంలోని జూపెడ, కాకరవాయి, సుబ్లేడు, పాతర్లపాడు, దమ్మాయిగూడెం, ఎదుళ్లచెరువు, జల్లెపల్లి గ్రామాల్లో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి బీరోలు, తిరుమలాయపాలెం సొసైటీ చైర్మన్లు రామసహాయం నరేష్‌రెడ్డి, చావా వేణు సీఈఓలు సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి మండల వ్యవసాయాధికారి నారెడ్డి సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

జి. శ్రీనివాస్, ACM - 70754 60585 రమేష్, ACO-9059115968
ఖమ్మం ఎస్ ఉపేందర్ - 99591 24151 వైరా ఐ. రాందాస్ - 98898 8184
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957